జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం5 ఏప్రిల్ 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

## హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు భేష్



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి): చందానగర్ హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు భేష్ అని, సమాజాన్ని తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పధంతో అన్న దానంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి ఈ సందర్భంగా అభిమానులు అభినందనలు తిలిపారు. హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరవహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన 178వ వారం అన్న ప్రసాదం హోప్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ ప్రజలకు వడ్డించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చేయాలా అరుదుగా జరుగుతుంది అన్నారు. ప్రజలకు



## శంషాబాద్ లో ఫుట్ పాత్ ఆక్రమణలపై

# జిహెచ్ఎంసి అధికారులు కొరడా

- శంషాబాద్ బస్టాండ్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు వరకు వందల సంఖ్యలో ఫుట్ పాత్ ఆక్రమణలు గుర్తించిన జిహెచ్ఎంసి
- జోనల్ కమిషనర్ చంద్రకళ పర్యవేక్షణలో కూల్చివేతలు
- జిహెచ్ఎంసి అధికారులు నాలుగు బృందాలుగా ఏర్పడి కూల్చివేతలు ప్రారంభం
- భారీ పోలీస్ బందోబస్తు మధ్య ఫుట్ పాత్ ఆక్రమణలు కూల్చివేతలు
- ఫుట్ పాత్ లను అక్కడ నుంచి వ్యాపారం చేస్తే సహించేది లేదు
-శంషాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ చంద్రకళ



రాజేంద్రనగర్, ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి) ఫుట్ పాత్ లను అక్కడ నుంచి వ్యాపారం చేస్తే సహించేది లేదని శంషాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ చంద్రకళ హెచ్చరించారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని శంషాబాద్ బస్టాండ్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు వరకు ఉన్న రోడ్డుకు ఇరువైపులా అనేక నిర్మాణాలు ఫుట్పాత్లను ఆక్రమించి నిర్మించాలని జిహెచ్ఎంసి అధికారులు గుర్తించారు వాటికి అనేకసార్లు నోటీసులు జారీ చేసిన పట్టించుకోకపోవడంతో శంషాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ చంద్రకళ ఆదేశాలతో శనివారం జోనల్ పరిధిలోని జిహెచ్ఎంసి సిబ్బంది వందల సంఖ్యలో చేరుకొని భారీ పోలీస్ బందోబస్తు మధ్య దాదాపు 15 జెసిబి లతో నాలుగు బృందాలుగా ఏర్పడి ఫుట్ పాత్ ఆక్రమణలు పూర్తిగా తొలగించారు. అక్రమంగా తొలగింపులు జోనల్ పరిధిలోని డిప్యూటీ కమిష నర్లతో కలిసి జోనల్ కమిషనర్ చంద్రకళ దగ్గర

## ఉప్పల్ మినీ శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు



ఉప్పల్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమా లలో భాగంగా శనివా రం నాగ అలేఖ్య శిష్య బృందం కూచి పూడి నృత్య ప్రద ర్శన ఎంతగానో అలరి ంచింది. మూషిక వాహన ఒకపరి కొకపరి అదిగో అలల దిగో నారాయణ అచ్యుత భావములోన శుద్ధబ్రహ్మ కొండలలో నెలకొన్న వేయు నామాల రామ శబ్దం శార దాంబ గరు డ గమన నమశ్శివాయతే మొదలైన అంశాలను దీతిక సమన్విత జనుష

## అల్వాల్ లో 'స్నూకర్ సిండికేట్' ప్రీమియం క్లబ్ ఘన ప్రారంభం

### -ఈటల రాజేందర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం

### -- బీజేపీ నేతల సమక్షంలో వేడుకలు



అల్వాల్ , ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి ) అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం సెలెక్ట్ టాకీస్ రోడ్లో మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ నిన్న రాత్రి అల్వాల్ లో ఏర్పాటు చేసిన 'స్నూకర్ సిండికేట్ (ప్రీమియం క్లబ్ ఊ లౌంజ్)' ప్రారం భోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, ఘనంగా ప్రారంభించారు. ఆయన చేతుల మీదుగా క్లబ్ ప్రారంభం కావడంతో కార్యక్రమం విశేష ప్రాధాన్యం సంతరిం చుకుంది.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ, యువతకు వినోదంతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించే ఇలాంటి ప్రీమియం క్లబ్‌లు సమాజం లో సానుకూల మార్పులకు దోహదపడతాయని పేర్కొన్నారు. వ్యాపార రంగంలో యువతలకు ముందుకు రావడం అభినందనీయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల మాణిక్య రెడ్డి, శ్రీనివాస్ వర్మ

## ప్రజలకు ఇబ్బంది కలగకుండా సీవరేజ్ అవుట్లెట్ ఎట్టి పరిస్థితి లో ఏర్పాటు చేస్తాం

### - ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి చిల్కానగర్ డివిజన్లోని మల్లికార్జున నగర్ బొడ్రాయి ప్రాంతం నుండి వచ్చే సీవరేజ్ వాటర్ కి అవుట్లెట్ ఎట్టి పరిస్థితుల్లో ఏర్పాటు చేస్తాం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్లోని మల్లికార్జున్ నగర్ కాలనీ నుండి చిల్కానగర్ గుట్టపై నుండి బొడ్రాయి ప్రాంతం నుంచి వచ్చే సీవరేజ్ వాటర్ పైప్ లైన్ కి నూతన అవుట్లెట్ని ఏర్పాటు చేయమని బస్తీ వాసులు మాజీ కార్పొరేటర్ బండాల గీతా ప్రవీణ్ ముదిరాజు ను కోరడం జరిగిం

## తెలంగాణలో గూండాల రాజ్యం నడుస్తుంది

### - చిర్ర రవీందర్ యాదవ్

### - రాష్ట్రాన్ని పూర్తిగా గూండాల రాజ్యంగా మార్చారు

### - సీఎం రేవంత్ రెడ్డి పై శేరిలింగంపల్లి యువ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ ధ్వజం



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):** ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడి పై శేరిలింగంపల్లి ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పిరికిపందల్లా దాడి చేసారని, తీవ్రంగా ఖండిస్తున్నామని వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ,రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని పూర్తిగా గూండాల రాజ్యంగా మార్చేశారని మండిపడ్డారు.ప్రధాన ప్రతిపక్ష నేత క్యాంపు కార్యాలయంపైనే దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నట్లా? లేనట్లా? అని ప్రశ్నించారు.పోలీసులు చట్టాన్ని కాపాడాల్సింది పోయి కాంగ్రెస్‌కు ప్రైవేట్ సైన్యంలా వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. దాడులకు పాల్పడుతున్న మూకలను పోలీసులు ఎందుకు అడ్డుకోవడం లేదని నిలదీశారు. కాంగ్రెస్ సన్నాసుల్లారా, మీ చిల్లర దాడులకు బీఆర్ఎస్ ఏమాత్రం భయపడదు అని హెచ్చరించారు. గ్రామ సభల్లో ఇప్పటికే ప్రజలు మిమ్మల్ని తిడుతున్నారు, మిమ్మల్ని తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయి అన్నారు.ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలను ధీటుగా ఎదుర్కొంటామని చెప్పారు. ప్రజలే తగిన గుణపాఠం చెప్పడానికి సిద్దంగా వున్నారు అని ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

## చలివేంద్రం ఏర్పాటు చేయడం మన బాధ్యత

### వి జగదీశ్వర్ గౌడ్






**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):**మండే ఎండలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు మనందరికీ తెలుసు ఇలాంటి పరిస్థితుల్లో చలివేంద్రం ఏర్పాటు చేయడం అనేది కేవలం ఒక కార్యక్రమం కాదు అది మన బాధ్యత అని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని,ప్రజల దాహం తీర్చేందుకు చందానగర్ డివిజన్ నాయకులు కట్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో చందా నగర్ బస్ స్టాప్ నందు ఏర్పాటు చేసిన చల్లని తాగునీరు (చలివేంద్రాన్ని) శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....మన కాంగ్రెస్ ప్రభుత్వం,మన నాయకత్వం ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందని,ప్రజల దాహం తీర్చడం ద్వారా ప్రజల దాహాన్ని తీర్చినవాళ్ళం అవుతామని అన్నారు.మన ప్రతి కాలనీలో,ప్రతి వీధిలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి,సేవే మా ధర్మం అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.మన చేతుల్లో ఉన్న శక్తిని,ప్రజల సేవ కోసం ఉపయోగిస్తేనే మన రాజకీయాలకు నిజమైన అర్థం వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ రఘునందన్ రెడ్డి,మైనారిటీ చైర్మన్ అజీమ్,నాయకులు అయాజ్ ఖాన్,బీసీ నాయకులు హరి కిషన్,సౌందర్య రాజన్,అమరేందర్ రెడ్డి,మూర్తి,కార్తీక్ గౌడ్,రషీద్,యలమంచి ఉదయ్ కిరణ్,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు మధు,ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు చంద్రమౌళి మహిళలు పార్వతి,సంగీత తదితరులు పాల్గొన్నారు..

## మెడిసిటీలో అందుబాటులోకి అత్యాధునిక కేరు యూనిట్

### - నిపుణులైన వైద్యులు, సిబ్బందిచే పర్యవేక్షణ



**మేడ్చల్, ఏప్రిల్ 4 (ప్రజాజ్యోతి):**ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధి ఘనపూర్లోని మెడిసిటి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అనుబంధ మెడిసిటి ఆసుపత్రిలో ఆధునీకరించిన ఇంటెన్సివ్ కేర్ యూనిట్ ఐసియును శనివారం ప్రారంభించారు. శనివారం సాంప్రదాయబద్ధమైన పూజాధికాలు నిర్వహించిన తదుపరి మెడిసిటి హాస్పిటల్స్ సీఈఓ ఐనిష్ మర్చంట్ రిబ్బన్ కట్ చేసి ప్రేక్షకులకు అందుబాటులోనికి తీసుకొని వచ్చారు. 20 పడకల కెపాసిటీ కలిగిన ఐసియూ యూనిట్లో ఆధునిక వైద్య పరికరాలతో పాటూ వెంటిలేటర్లు, డయాలసిస్ యూనిట్లు కూడా ఏర్పాటు చేయబడి అత్యవసర పరిస్థితులలో రోగులకు చికిత్స అందించడానికి అవసరమైన అన్ని సదుపాయములు ఉన్నాయని ఆస్పత్రి సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, ప్రెసిడెంట్, షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ వారు మాట్లాడుతూ.. మెడిసిటి హాస్పిటల్స్ ద్వారా రోగులకు అత్యాధునిక వైద్య సేవలను అందుబాటైన ధరలలో అందించే లక్ష్యంలో భాగంగా ఈ ఆధునిక ఐసియును ఆసుపత్రి యాజమాన్యం అందుబాటులోనికి తెచ్చిందని వివరించారు. త్వరలో మరిన్ని ఆధునిక వ్యవస్థలను రోగులకు అందుబాటులోనికి తీసుకొని వస్తామని ప్రకటించారు. అనంతరం శ్రీ ఐనిష్ మర్చంట్, సీఈఓ మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితులలో వచ్చే రోగుల ప్రాణాలు కాపాడడానికి అవసరమైన అన్ని రకాల సదుపాయాలు ఐసియులో ఏర్పాటు చేశామని వివరించారు. నిపుణులైన వైద్యులు, సిబ్బంది పర్యవేక్షణలో ఈ ఐసియు పర్యవేక్షించబడుతుందని అన్నారు. కార్యక్రమంలో మెడిసిటి గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ డా. సి గీత, డైరెక్టర్, మెడికల్ అడ్మినిస్ట్రేషన్, మెడిసిటి హాస్పిటల్ డా. దేవేంద్ర సింగ్ నేగి, ప్రిన్సిపాల్, మెడిసిటి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లతో పాటూ పలువురు వైద్యులు, నర్సింగ్ మరియు పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్డి - మున్నూరు కాపు శ్మశాన వాటికలో అతిత్వరలో అభివృద్ధి పనులు

### - రూ.38 లక్షల నిధులు మంజూరు

### - ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి** ఉప్పల్ లోని రెడ్డి - మున్నూరు కాపు శ్మశాన వాటిక అభివృద్ధి పనులు అతి త్వరలోనే ప్రారంభం కానున్నట్టుగా ఉప్పల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారుఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి శనివారం రెడ్డి - మున్నూరు కాపు స్మశాన వాటిక కమిటీ ప్రతినిధులతో కలిసి శ్మశానవాటికను పరిశీలించారు.ఉప్పల్ లోని రెడ్డి - మున్నూరు కాపు శ్మశాన వాటికలో ఇప్పటివరకు రూ.1 కోటి 50 లక్షలతో అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు ప్రస్తుతం ఆఫీస్ రూమ్, ఇతర అభివృద్ధి పనులకు రూ.38 లక్షల నిధులను మంజూరు చేయించినట్లుగా తెలిపారు. అతి త్వరలోనే పనులను చేపట్టి పూర్తి చేసేలా చర్యలు చేపట్టనున్నట్లుగా తెలిపారు.నియోజకవర్గంలోని ప్రతి స్మశాన వాటికలలో కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి చెప్పారు కార్యక్రమంలో అధ్యక్షులు మేకల హనుమంత్ రెడ్డి గోనె ప్రభాకర్ రెడ్డి గిరి రామకృష్ణ ఐనాలా వెంకటేష్ డి ఆర్ రాజు,మేకల దయాసాగర్ రెడ్డి,పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మందుముల అంజి రెడ్డి,గోనె ప్రేమ్ సాగర్ రెడ్డి,సల ప్రభాకర్ రెడ్డి,మేకల శరత్ రెడ్డి మేకల సామవేద్ రెడ్డి,గోనె కృష్ణ రెడ్డి ,ఐనాలా వెంకటేష్ సిద్ధు రోకటి నర్సింగ్,రామ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు ఇబ్బంది కలగకుండా సీవరేజ్ అవుట్లెట్ ఎట్టి పరిస్థితి లో ఏర్పాటు చేస్తాం

### - ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి** చిల్కానగర్ డివిజన్లోని మల్లికార్జున నగర్ బొడ్రాయి ప్రాంతం నుండి వచ్చే సీవరేజ్ వాటర్ కి అవుట్లెట్ ఎట్టి పరిస్థితుల్లో ఏర్పాటు చేస్తాం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్లోని మల్లికార్జున్ నగర్ కాలనీ నుండి చిల్కానగర్ గుట్టపై నుండి బొడ్రాయి ప్రాంతం నుంచి వచ్చే సీవరేజ్ వాటర్ పైప్ లైన్ కి నూతన అవుట్లెట్ని ఏర్పాటు చేయమని బస్తీ వాసులు మాజీ కార్పొరేటర్ బండాల గీతా ప్రవీణ్ ముదిరాజు ను కోరడం జరిగింది ఎట్టి పరిస్థితుల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో అవుట్ రోడ్డు ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. శనివారం చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు జల్లి మోహన్ మల్లికార్జున్ నగర్ అధ్యక్షులు అశోక చారి, మల్లికార్జున్ నగర్ కాలనీ సభ్యులు మరియు బొడ్రాయి ప్రాంతంలో ఉన్న ప్రజలను తీసుకొని ఎన్నో రోజులుగా సివరేజ్ అవుట్లెట్ లేక తీవ్ర ఇబ్బంది పడుతున్న బస్తీ వాసులను తీసుకుని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి వాటర్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ ని వారి కార్యాలయంలో కలవడం జరిగింది ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ వాటర్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ కి సమస్యను వివరిస్తూ గుట్టపై నుండి బొడ్రాయి ప్రాంతం నుండి వచ్చే సివరేజ్ పైప్ లైన్ కి అవుట్లెట్ లేకుండా శివరాజ్ వాటర్ అంతా కూడా మ్యాన్ హోల్స్ నుండి ఓవర్ ఫ్లో అయి బస్తీ వాసులు ఇండ్లలో కెళ్ళి ప్రజలు ఇళ్ల నుండి బయటికి రాలేని పరిస్థితులతో తీవ్ర ఇబ్బంది కలుగుతుందని వారికి అక్కడ తీసిన ఫోటోలను వీడియో లను చూపిస్తూ వివరించడం జరిగింది. వెంటనే స్పందించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ సోమవారం నాడు జోనల్ కమిషనర్ రాధిక గుప్తా తో కలిసి స్పాట్ని విసిట్ చేసి వీలైనంత తొందరలో ట్రంక్ లైన్ ఏర్పాటు చేసి సీవరేజ్ వాటర్ ని ఇరిగేషన్ నాలా లోకి వెళ్లే విధంగా అన్ని చర్యలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఎండీ మౌలాలి,శ్యామ్,భరత్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బస్తీ వాసులు మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ప్రజల ఆరోగ్య రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### - చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి

### - చేవెళ్లలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

**చేవెళ్ల ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి):** ప్రజల ఆరోగ్య రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. ప్రజలు ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యంగా ఉండాలంటే ముందస్తు జాగ్రత్తలు, సరైన జీవనశైలి అవసరమని తెలిపారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్, మాజీ సర్పంచ్ బండారు శైలజ ఆగిరెడ్డి, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శంషాబాద్ లో ఫుట్ పాత్ ఆక్రమణలపై జిహెచ్ఎంసి అధికారులు కొరడా

- శంషాబాద్ బస్టాండ్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు వరకు వందల సంఖ్యలో ఫుట్ పాత్ ఆక్రమణలు గుర్తించిన జిహెచ్ఎంసి
- జోనల్ కమిషనర్ చంద్రకళ పర్యవేక్షణలో కూల్చివేతలు
- జిహెచ్ఎంసి అధికారులు నాలుగు బృందాలుగా ఏర్పడి కూల్చివేతలు ప్రారంభం
- భారీ పోలీస్ బందోబస్తు మధ్య ఫుట్ పాత్ ఆక్రమణలు కూల్చివేతలు
- ఫుట్ పాత్ లను అక్కడ నుంచి వ్యాపారం చేస్తే సహించేది లేదు

-శంషాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ చంద్రకళ





**రాజేంద్రనగర్, ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి)** ఫుట్ పాత్ లను అక్కడ నుంచి వ్యాపారం చేస్తే సహించేది లేదని శంషాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ చంద్రకళ హెచ్చరించారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని శంషాబాద్ బస్టాండ్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు వరకు ఉన్న రోడ్డుకు ఇరువైపులా అనేక నిర్మాణాలు ఫుట్పాత్లను ఆక్రమించి నిర్మించాలని జిహెచ్ఎంసి అధికారులు గుర్తించారు వాటికి అనేకసార్లు నోటీసులు జారీ చేసిన పట్టించుకోకపోవడంతో శంషాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ చంద్రకళ ఆదేశాలతో శనివారం జోనల్ పరిధిలోని జిహెచ్ఎంసి సిబ్బంది వందల సంఖ్యలో చేరుకొని భారీ పోలీస్ బందోబస్తు మధ్య దాదాపు 15 జెసిబి లతో నాలుగు బృందాలుగా ఏర్పడి ఫుట్ పాత్ ఆక్రమణలు పూర్తిగా తొలగించారు. అక్రమంగా తొలగింపులు జోనల్ పరిధిలోని డిప్యూటీ కమిషనర్లతో కలిసి జోనల్ కమిషనర్ చంద్రకళ దగ్గర ఉండి పరిశీలించారు.అక్రమంలో కూల్చివేస్తున్నక కొందరు నిర్మాణదారులు గొడవకు దిగడంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకొన్నారు, అనంతరం ఆక్రమణలు పూర్తిగా తొలగించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ శంషాబాద్ నుండి నర్కూడ వైపు వెళ్లే రోడ్డు పై వాహనాల రాకపోకలు విపరీతంగా పెరిగాయని అన్నారు. శంషాబాద్ బస్టాండ్ నుండి ఈ రోడ్డు 80 ఫీట్ల విస్తీర్ణంతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మించాలని ప్రభుత్వం కూడా మంజూరు చేసింది అన్నారు. దానిలో భాగంగానే పరిశీలించడం జరిగిందని, ఆ రోడ్డును పరిశీలించడంతో రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాత్ ఆక్రమణలు రోడ్డుపైనే వ్యాపారులు చేయడం గుర్తించమన్నారు. అనేకసార్లు మున్సిపల్ సమయంలో కూడా నోటీసులు ఇవ్వడం జరిగిందని ఇప్పుడు జిహెచ్ఎంసి లో కూడా ఆక్రమణ తొలగిస్తామని ముందే సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు పైన వారు స్వచ్ఛందంగా తొలగించకపోవడంతో ఆక్రమణ పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. మరోసారి ఫుట్ పాత్ లను ఆక్రమించి రోడ్డుపై వ్యాపారం చేస్తే ఊరుకునేది లేదని కూల్చివేతలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు వివిధ సర్కిల్ డిప్యూటీ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు,ఆర్జీఐఏ సిఐ సంజీవ,డిఐ పవన్ కుమార్, ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్, జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణలో ఇంటి యజమానులకు నష్టం జరుగకుండా వేయాలి

- నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్
- శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళకు వినతి పత్రం ఇస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి)** రోడ్డు విస్తరణ పనులు ఇంటి యజమానులకు నష్టం జరగకుండా రోడ్డు విస్తరణ చేయాలని నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ బస్టాండ్ నుండి రాళ్లగూడ వరకు చేపట్టిన రోడ్డు విస్తరణలో ఇంటి యజమానులకు నష్టం జరగకుండా చూడాలని కోరుతూ శనివారం శంషాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ చంద్రకళకు వినతి పత్రం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా శంషాబాద్ బస్టాండ్ నుండి నర్కూడ వరకు దాదాపు 5 కిలోమీటర్ల మేర 80 ఫీట్ల వెడల్పుతో రోడ్డు విస్తరణ పనులకు మంజూరు చేసిందన్నారు. దానిలో భాగంగా శనివారం శంషాబాద్ బస్టాండ్ నుండి రాళ్ల గూడ వరకు చేపట్టిన విస్తరణలో భాగంగా కూల్చివేతల ప్రారంభించడంతో ఇంటి యజమానులకు నష్టం జరగకుండా చూస్తే రోడ్డు విస్తరణలకు ప్రతి ఒక్కరు సహకరిస్తారు అన్నారు. ఎవరిదైనా నిర్మాణం రోడ్డు విస్తరణలో పోతే వారికి త్వరగా నష్టపరిహారం అందే విధంగా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గణేష్ గుప్త, మహేందర్ రెడ్డి, చేవెళ్ల ప్రసాద్, మేకల వెంకటేష్, జ్ఞానేశ్వర్ యాదవ్, నాగేష్ యాదవ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీ లేని కృషి చేస్తాం :

- పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):**కొండాపూర్ డివిజన్ పరిధిలోని వైట్ ఫీల్డ్ లో గల శ్రీ రామాలయం దేవాలయం నుండి అంజయ్య నగర్ వరకు నెలకొన్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలపై టౌన్ ప్లానింగ్ విభాగం,ట్రాఫిక్ విభాగం, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... వైట్ ఫీల్డ్ రామాలయం దేవాలయం నుండి అంజయ్య నగర్ వరకు నిత్యం ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారుఅని,ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై రోడ్డు విస్తరణ కై తీసుకోవాల్సిన చర్యల పై అధికారులతో కలిసి పాదయాత్ర గా స్వయంగా నడుచుకుంటూ వెళ్లడం జరిగినదిఅని, సాఫ్ట్ వేర్ ఉద్యోగులు,పాఠశాలల కు,కళశాలలకు వెళ్లే విద్యార్థులకు,ఉద్యోగులకు,వ్యాపారస్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని,వాహన దారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని,రోడ్డు ఆక్రమణ ల పై ఉక్కుపాదం తో తొలగిస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని,ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసినారు.ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి గాని తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన పనులు పై అధికారులకు పలు సూచనలు,సలహాలు తెలియచేయడం జరిగినది. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని,రోడ్డు మధ్యలో అడ్డంకిగా ఉన్న ఎలక్ట్రికల్ స్థంబాలను త్వరితగతిన స్థాన భ్రంశం చేయాలని, అవసరమున్న చోట రోడ్డు విస్తరణ చేపట్టాలని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలియచేసారు.అదేవిధంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పిఎసి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఏఈ రాజేష్, టౌన్ ప్లానింగ్ ఏసిపి కరుణాకర్ నాయకులు నాయి నేనీ చంద్రకాంత్ రావు,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బస్వరాజు,నర్సింహ సాగర్, గణపతి, కార్యకర్తలు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ లో చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి** చలివేంద్రం ని ఏర్పాటు చేసిన రామంతపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్ శ్రీకాంత్ యాదవ్ వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆభినందయమని పరమేశ్వర్ రెడ్డి అన్నారు ఉప్పల్ నియోజకవర్గం రామంతపూర్ పబ్లిక్ స్కూల్ బస్ స్టాప్ లో వల్లపు శ్రీకాంత్ యాదవ్ ఏర్పాటు చేసిన చలివేంద్రంని పరమేశ్వర్ రెడ్డి ప్రారంచారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన శ్రీకాంత్ యాదవ్ ని అభినందిస్తున్నట్లు చెప్పారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అన్నారు. రామంతపూర్ ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారుఈ కార్యక్రమంలో గణేష్ నాయక్ పూస సత్యనారాయణ జలీల్ పాషా కంది శ్రవణ్ రెడ్డి, బుల్లెట్ అశోక్,ముత్యాల జంగయ్య, బాబురావు, బాలరాజ్, సందీప్, స్వామి, జి స్వామి, భాస్కర్ గంగపుత్ర, భాస్కర్, శ్రీధర్, రాజి రెడ్డి, ఇంద్రాసెన రెడ్డి, సంతోష్ యోగి, రాజ కుమార్, చింటు, కిరణ్,గౌతమ్, రాంరాజ్, రమ కృష్ణ, నవీన్, మహేష్, మెంగా రవి, రాజు, రవి,విజ్జు, సతీష్ గౌడ్, సాయి యాదవ్, శంకర్, అజ్జు, అంబికా, శ్రీలత, శోభ తదితరులు పాల్గొన్నారు

# ఉప్పల్ లో ఘనంగా రన్ ఫర్ జీసస్ ర్యాలీ

**ఉప్పల్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి** గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ పండుగలను పురస్కరించుకొని ఉప్పల్ లో ఉన్న అన్ని సంఘాల పాస్టర్లు, ఆధ్వర్యంలో శనివారం ఉప్పల్ లో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారుఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి రక్షణ కోసం ఈలోకంలో క్రీస్తు జన్మించారని, అందరిని సమానంగా చూడాలని, ప్రేమ కరుణ భావాలతో మెలగాలని, సేవతో ఉండాలని చెప్పిన కరుణమయుడన్నారురన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన, పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు కాగా ఉప్పల్ గణేష్ నగర్ చర్చి నుండి ప్రారంభమైన ఈ రన్‌ఫర్ జీసస్ ఉప్పల్ క్రాస్ రోడ్డు వద్ద ముగిసింది ఈ కార్యక్రమంలో చిల్కనగర్ డివిజన్ ఇంచార్జ్ ఆకిటి ఆగం రెడ్డి ఉప్పల్ క్రిస్టియన్ మైనారిటీ నాయకులు సీదర్ల పుష్పరాజ్ కొంపల్లి బాలరాజ్ ముదిరాజ్ రాజేష్ ఉప్పల్ నియోజకవర్గం క్రిస్టియన్ మైనారిటీ కోర్డినేటర్ సద్గునరావు ఉప్పల్ సీనియర్ పాస్టర్ జి కె బాబు పాస్టర్ బి సి కె దేవదానం పాస్టర్ గోన ఫిలిప్ పాస్టర్ అగ్రిప్ప పాస్టర్ అశోక్ రాఠి పాస్టర్ డాక్టర్ శ్రీనివాస్ పాస్టర్ జాకబ్ రాజ్ పాస్టర్ ప్రభాకర్ పాస్టర్ నతనియేలు పాస్టర్ విజయ్ కుమార్ పాస్టర్ జాన్ పాస్టర్ దేవరాజ్ లోకల్ పాస్టర్స్ అన్ని చర్చ్ ల సంఘ పెద్దలు అధిక సంఖ్యలో ర్యాలీ లో పాల్గొన్నారు.



## బీజేపీ ఉప్పల్ డివిజన్ అధ్యక్షునిగా ఏడాది కాలం పూర్తి చేసుకున్న మర్నేని ఫణీంద్ర



**ఉప్పల్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి** భారతీయ జనతా పార్టీ ఉప్పల్ డివిజన్ అధ్యక్షుని గా ఏడాది కాలం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను మాజీ శాసన సభ్యులు బేతి సుబాష్ రెడ్డి ని బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్ప రెడ్డి ని బీజేపీ రాష్ట్ర నాయకులు ధర్మ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి చిరు సత్కారం చేసి లక్ష్మీనరసింహ స్వామి అభిషేక ప్రసాదం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా మార్నేని ఫణింద్ర ఉప్పల్ పట్టణ ప్రజలకు బిజెపి నుండి ఉప్పల్ డివిజన్ అధ్యక్షునిగా ఏడాది కాలం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ పార్టీని డివిజన్లో బలోపేతం చేస్తూ ప్రజల సమస్యల పట్ల అధికారులను నిలదీస్తూ అలాగే డివిజన్లో ఈ ఏడాది కాలంలో దాదాపు 82 లక్షల వర్క్స్ సాంక్షన్ చేయించి అలాగే డివిజన్లో ఉన్న ఎన్నో పెండింగ్ పనులు కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పూర్తి చేయించడం జరిగింది ప్రజాసేవలో విజయవంతంగా నిలవడం నా అదృష్టమని ఎల్లప్పుడూ పార్టీ కార్యకర్తలకి శ్రేయోభిలాషులకు ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు

## యెన్కెపల్లి 11వ వార్డ్ కౌన్సిలర్ మద్యపాగు మహేష్ చలివేంద్రం ప్రారంభం

**- ముఖ్య అతిథిగా మున్సిపాలిటీ చైర్మన్ షాబాద్ సోనియా దర్శన్ పాల్గొన్నారు**

**- ప్రజల దాహం తీర్చేందుకు వేసవిలో సేవా కార్యక్రమం**



**మొయినాబాద్ :ఏప్రిల్ 04 ( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి బస్ స్టాప్ వద్ద వేసవి వేడిని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు చల్లని తాగునీరు అందించేందుకు 11వ వార్డ్ కౌన్సిలర్ మద్యపాగు మహేష్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపాలిటీ చైర్మన్ షాబాద్ సోనియా దర్శన్ హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా షాబాద్ దర్శన్ మాట్లాడుతూ.... వేసవికాలంలో ప్రయాణికులు, కార్మికులు మరియు సాధారణ ప్రజలు దాహంతో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. సమాజ సేవలో ప్రజాప్రతినిధులు ముందుండి పనిచేయడం అభినందనీయమని తెలిపారు.కౌన్సిలర్ మద్యపాగు మహేష్ మాట్లాడుతూ.... ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని, వేసవి కాలం మొత్తం నిరంతరం చల్లని తాగునీరు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో 9వ వార్డ్ కౌన్సిలర్ ముదిగొండ ప్రభాకర్ యాదవ్, వాటర్ ఆఫీసర్ వెంకటేష్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెంద్యాల శ్రీనివాస్, సికిందర్, ముదిగొండ ఈశ్వర్ యాదవ్, చెన్న రెడ్డి, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ కౌన్సిలర్‌కు అభినందనలు తెలిపారు.



# అధిక ఫీజు వసూలు చేస్తున్న సుజాత స్కూల్ యజమాన్యం

**- స్కూల్ గేటు ముందు ధర్నాకు దిగిన తల్లిదండ్రులు**

**-సుజాత స్కూల్ డౌన్ డౌన్" నినాదాలతో మారుమోగిన పరిసరాలు**

**రోడ్డుపై ధర్నాతో 40 నిమిషాలు ట్రాఫిక్‌కు తీవ్ర -అంతరాయం**



**మొయినాబాద్, ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండలంలోని నాగిరెడ్డి గూడ గ్రామ పరిధిలో ఉన్న సుజాత ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం అకస్మాత్తుగా 30 శాతం ఫీజులను పెంచడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా భారీగా ఫీజులు పెంచడం అన్యాయమని పేర్కొంటూ, పెరిగిన ఫీజులను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ స్కూల్ గేటు ముందు పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు "సుజాత స్కూల్ డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేస్తూ తమ నిరసనను గట్టిగా వ్యక్తం చేశారు. పాఠశాల యాజమాన్యం తీసుకున్న నిర్ణయం తమపై ఆర్థిక భారం మోపుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 40 నిమిషాల పాటు రోడ్డుపై కూర్చొని ఆందోళన చేయడంతో వాహన రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో ఆ మార్గంలో ప్రయాణించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.తల్లిదండ్రులు మాట్లాడుతూ, గత సంవత్సరంతో పోలిస్తే ఈసారి ఫీజులు అనవసరంగా పెంచారని, మధ్య తరగతి కుటుంబాలకు ఈ భారం మోయడం చాలా కష్టమని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, ఫీజుల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని యాజమాన్యాన్ని కోరారు.ఇదిలా ఉండగా, సంఘటనపై సమాచారం అందుకున్న స్థానిక అధికారులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. తల్లిదండ్రులతో చర్చలు జరిపి సమస్యను శాంతియుతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు.ఈ ఘటనతో ప్రాంతంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే అధికారులు జోక్యం చేసుకోవడంతో పరిస్థితి క్రమంగా సద్దుమణిగింది. ఈ నేపథ్యంలో సుజాత స్కూల్ యాజమాన్యం తల్లిదండ్రులకు 10 రోజుల సమయం ఇవ్వాలని కోరుతూ, సమస్యపై సమగ్రంగా చర్చించి సరైన నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. దీంతో తల్లిదండ్రులు తాత్కాలికంగా తమ ఆందోళనను విరమించారు.

# నిరుపేదలకు రూ. 3 లక్షల 94 వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కల పంపిణీ

**- టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి) :** నగరంలో కార్పొరేట్ వైద్యం చేయించుకోని ఆర్థిక స్తోమత లేని నిరుపేదలైన పలువురు అనారోగ్యంతో బాధపడుతున్న వారు ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్, ఫతేనగర్ కు చెందిన మహమ్మద్ సబ్బజ్ ఖాన్ కు, రూ. 41వేలు, బాలానగర్ డివిజన్ కు చెందిన పూర వీరేశం గౌడ్ కు, రూ. 60 వేలు, మూసాపేట్ డివిజన్ కు చెందిన పందులోలు స్వాతికి రూ. 60వేలు, కూకట్ పల్లి కి చెందిన లులకపు వినయ్, లూలకపు రూ. 60వేలు, బాలానగర్ డివిజన్ కు చెందిన తన్నీరు అంజయ్యకు రూ. 60వేలు మూసాపేట్ డివిజన్ కు చెందిన మహమ్మద్ సిరాజ్ రూ. 60వేలు బాలానగర్ డివిజ న్ కు చెందిన కాసుల ప్రమీలకు రూ. 53వేల చెక్కులు మంజూరు అయ్యాయి. కూకట్ పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయానిదికి దరఖాస్తులు చేసుకున్నారు. రూ. 3 లక్షల 94 వేల ముఖ్యమంత్రి సహానిది మంజూరు అయ్యాయి. ముఖ్యమంత్రి సహా య నిధి చెక్కులను బండి రమేష్ చేతుల మీదుగా శనివారం పార్టీ కార్యాలయంలో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, గాలి బాలాజీ, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, కొప్పిశెట్టి దినేష్ కుమార్, గంధం రాజు, సీనియర్ నాయకులు పులి శివకుమార్ గౌడ్, గోపాల్ చౌదరి, రంగమోహన్, అక్బర్, ప్రసన్నకుమార్, మధు, మహేందర్, కలికోట బాలరాజు, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి చేయడం హేయమైన చర్య

**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్**

**- మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ క్యాంపు కార్యాలయం పై దాడిని తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్ నాయకులు**



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి)** కెసిఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి చేయడం హేయమైన చర్య అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్ పేర్కొన్నారు.తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ శాసనసభ్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అధికార నివాసం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్.శనివారం గజ్వేల్‌లో బీఆర్ఎస్ అధినేత కే.సి.ఆర్ క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్‌కు చెందిన కొందరు వ్యక్తులు దాడి చేసి, అద్దాలు, ఫర్నిచర్ ధ్వంసం చేయడంతో పాటు గోడలపై బలవంతంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోను ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్య విలువలపై జరిగిన తీవ్రమైన దాడిగా ఆయన అభివర్ణించారు.కేసిఆర్ కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని ఇలాంటి దౌర్జన్యానికి పాల్పడటం కాంగ్రెస్ పార్టీ అహంకారం, అసహనం, రాజకీయ అసహనాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తోందని అన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ భేదాలు సహజమైనవే గాని, ఇలాంటి దాడులు పూర్తిగా విరుద్ధమైనవి అని పేర్కొన్నారు.ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సాధించిన విజయాన్ని జీర్ణించుకోలేక ఈ విధమైన నీచ రాజకీయాలకు దిగడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు.ముఖ్యమంత్రి ఫోటోలను బలవంతంగా ప్రభుత్వ లేదా వ్యక్తిగత కార్యాలయాల గోడలపై ఏర్పాటు చేయాల్సినవి ఎలాంటి నిబంధనలు లేవని స్పష్టం చేశారు. ప్రజల గుండెల్లో స్థానం సంపాదించాలి గాని, బలవంతపు చర్యల ద్వారా కాదు అని తెలిపారు.ఈ ఘటన పూర్తిగా చట్టవిరుద్ధమైన రాజకీయ దౌర్జన్యమని పేర్కొంటూ, ఇందులో పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సంఘటనతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజల దృష్టిలో మరింత దిగజారి పోతుందని పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరు విధిగా ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలి

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి) :**ప్రతి ఒక్కరు ఆరు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించుకుంటే డాక్టర్ల సలహా ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందరకు సాయిబాబా చౌదరి అన్నారు.కే పిహెచ్బి కాలనీ సిక్స్త్ పేజ్ అబ్దుల్ కలాం పార్కు లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో వాసన్ ఐ కేర్, ఏషియన్ డెంటల్, సోరియాస్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో మెడికల్ క్యాంపును నిర్వహి ంచారు. ఈ క్యాంపులో కంటి పరీక్షలు, దంత పరీక్షలు, జనరల్ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమం లో సుమారుగా 250 మంది కాలనీవాసులు ఈ మెడికల్ క్యాంపు ని వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా సాయిబాబు చౌదరి మాట్లాడుతూ అందరూ కూడా ఎప్పటికప్పుడు మెడికల్ చకప్ ద్వారా తమ ఆరోగ్య పరిరక్షణ చేసుకోవాలని అదేవిధంగా కరోనా తర్వాత ఎక్కువ శాతం ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ కూడా అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అంతేకాకుండా ఎక్కువ శాతం క్యాన్సర్ లక్షణాలు ఉంటున్నాయని దయచేసి అందరూ కూడా హెల్త్ క్యాంపు ద్వారా క్యాన్సర్ పరీక్షలు కూడా చేయించుకోవాలని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా సాయిబాబా చౌదరి నిర్వహిస్తున్న బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఇనిస్ట్యూట్ వారి సౌజన్యంతో క్యాన్సర్ పరీక్షలు చేయించడం జరుగుతుంది. కాబట్టి పరీక్షలు అందరూ కూడా చేయించుకోవాలని ప్రతి ఒక్కరూ భయంతో కాకుండా బాధ్యతతో తమ ఆరోగ్య



పరిరక్షణలో భాగంగా పరీక్షలు చేయించుకోవాలని తెలియజేశారు. కాలనీవాసులు మాట్లాడుతూ సాయిబాబా చౌదరి గత 20 సంవత్సరములుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని స్వర్గీయ నందమూరి తారక రామారావు స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చిన సాయిబాబా చౌదరి స్వర్గీయ దండమూడి శోభనాద్రి స్ఫూర్తితో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, కరోనా సమయంలో ప్రతి ఒక్కరికి అండగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో కాలనీవాసులు రామారావు, కాలనీ సెక్రటరీ ప్రసాద్, మాజీ అధ్యక్షులు కోటేశ్వరరావు, జయప్రకాష్, చిలుకూరి గోవిందరాజులు, రమణ రావు, కాజా నవీన్, లైన్ రేఖ, వీరన్న బాబు, రాము, శ్రీనివాసరావు, సత్య, త్రినాధ్, వాసిరెడ్డి ప్రదీప్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాల కోసం యువత పనిచేయాలి

**-అలిండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు ఉప్పరి శ్రీనివాస్**

**-మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తమాలి మణయ్య**

**-ఏప్రిల్ 14 న సజ్జన్ పల్లి గ్రామంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవం**

**-అలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు**

**మొయినాబాద్: ఏప్రిల్ 04 ( ప్రజా జ్యోతి)** మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, మహనీయుల ఆశల కోసం యువత పని చేయాలని అన్నారుఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు ఉప్పరి శ్రీనివాస్, మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తమ్మలి మానయ్య, అన్నారు శనివారం నాడు అలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు,సజ్జన్ పల్లి గ్రామ వార్డు సభ్యులు కత్తుల కృష్ణ,మొయినాబాద్ మండల అంబేద్కర్ యువజన సంఘం సినియర్ నాయకులు కోడిజుట్టు శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్



విగ్రహావిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి రావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ ఈనెల 14వ తేదీన మొయినాబాద్ మండల పరిధిలో సజ్జన్ పల్లి చౌరస్తాలో ఏర్పాటుచేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మొయినాబాద్ మండల సినియర్ నాయకులు కేబుల్ రాజు,అలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర మీడియా కార్యదర్శి పొన్నగారి యాదగిరి,అలిండియా అంబేద్కర్ యువజన సంఘం మొయినాబాద్ మండల అధ్యక్షులు కమ్మధనం నరసింహ, అలిండియా అంబేద్కర్ యువజన సంఘం మొయినాబాద్ మండల ఉపాధ్యక్షులు ఏర్పల దయాకర్,తదితరులు పాల్గొన్నారు,

# వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఫార్మా ఎగుమతుల వృద్ధి

**ప్రభుత్వ పూర్తి మద్దతు ఉంటుందని**
**భరోసానిచ్చిన వాణిజ్య శాఖ కార్యదర్శి**
**- హైదరాబాద్ చింతన్ శివిర్‌లో పాల్గొన్న శ్రీ రాజేష్ అగర్వాల్**



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):** దేశంలో ఫార్మా రంగాన్ని బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన కార్యక్రమం భారత ఫార్మా రాజధాని, అంతర్జాతీయ జీవ సాంకేతికత కేంద్రం అయిన హైదరాబాద్‌లో నేడు ఒక ఉన్నత స్థాయి 'చింతన్ శివిర్' నిర్వహించారు.భారత ఫార్మాస్యూటికల్స్ ఎగుమతుల ప్రోత్సహక మండలి (ఫార్మెక్సిల్) సహకారంతో ఈ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వ వాణిజ్య శాఖ ఏర్పాటు చేసింది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఆవిష్కరించిన దార్శనికత నేపథ్యంలో ఈ చింతన్ శివిర్' ప్రత్యేక ప్రాముఖ్యతను సంతరించుకుంది.ఇందులో ఆరోగ్య సంరక్షణ రంగంలో ఆవిష్కరణలు, స్వయం సమృద్ధి ఆవశ్యకతను ప్రముఖంగా ప్రస్తావించిన ప్రధాని.. పరిశోధకులు,పారిశ్రామికవేత్తలు కొత్త మందులు, వైద్య సాంకేతికతలపై పేటెంట్లను పొందాలి. తద్వారా భారత్ సొంత ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చుకోవడమే కాకుండా వైద్య రంగంలో స్వయం సమృద్ధి,ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా మారుతుంది. శాస్త్ర సాంకేతికత, మానవ సంక్షేమంలో ప్రపంచానికి నాయకత్వం వహించగల దేశ సామర్థ్యాన్ని ఇది నిరూపిస్తుంది" అని వ్యాఖ్యానించారు.ప్రారంభ సమావేశానికి కేంద్ర ప్రభుత్వ వాణిజ్య శాఖ కార్యదర్శి ఐఎఎస్ అధికారి శ్రీ రాజేష్ అగర్వాల్ అధ్యక్షత వహించారు. ఫార్మెక్సిల్ చైర్మన్,ఫార్మాస్యూటికల్స్ శాఖ సంయుక్త కార్యదర్శి సహా ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.వాణిజ్య శాఖ కార్యదర్శి మాట్లాడుతూ.. భారత ఫార్మా పరిశ్రమ సాధిస్తున్న బలమైన వృద్ధిని ప్రధానంగా ప్రస్తావించారు. ప్రపంచ జనాభాలో దాదాపు 18--19 శాతం వాటా కలిగిన మన దేశం స్వయంగా పెద్ద మార్కెట్ అని.. పెరుగుతున్న ఆదాయాలతో ఆరోగ్య సంరక్షణకు డిమాండ్‌ను పెంచే ఒక భారీ మార్కెట్ అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం దాదాపు 60 బిలియన్ డాలర్ల విలువ కలిగిన ఈ పరిశ్రమలో దాదాపు 50 శాతం వాటా ఎగుమతుల నుండే వస్తోందన్న ఆయన.. స్థాయి, ధరల పోటీతత్వం, జెనరిక్ మందులలో ప్రపంచ నాయకత్వం కారణంగా భారత్ 'ప్రపంచపు ఫార్మసీ'గా అవతరించిందని ఆయన వివరించారు. అనిశ్చితి పెరగటంతో పాటు భౌగోళిక రాజకీయ అస్థిరత కలిగిన ప్రపంచంలో స్వయం సమృద్ధి సాధించాల్సిన అవసరాన్ని ఆయన చెప్పారు. దేశీయ ఫార్మా అవసరాలలో 80--90 శాతం (లేదా అంతకంటే ఎక్కువ) స్వదేశీ ఉత్పత్తి ద్వారానే తీర్చుకోవాలని.. ఏపీఐలు, బల్క్ డ్రగ్స్, ఇంటర్మీడియట్లలో కీలకమైన వాటి విషయంలో దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని ఆయన ఉద్ఘాటించారు.భారత్ సుమారు 200 దేశాలకు ఎగుమతులు చేస్తున్నప్పటికీ మార్కెట్ ఉనికిని మరింత బలోపేతం చేయడం ద్వారా ఎగుమతుల సరఫరా గొలుసును సురక్షితం చేసుకోవడానికి, విస్తరించడానికి ఇంకా గొప్ప అవకాశం ఉందని ఆయన గుర్తు చేశారు.హైదరాబాద్‌లో జరిగిన ఈ చింతన్ శివిర్ చర్చలు.. కేంద్ర ప్రభుత్వ పూర్తి మద్దతుతో ఎగుమతుల పోటీతత్వాన్ని పెంపొందించడం,వ్యాపార నిర్వహణ సౌలభ్యాన్ని మెరుగుపరచడం,ప్రపంచపు ఫార్మసీ గా భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేయ డం వంటి లక్ష్యాలతో కూడిన విధానపరమైన చర్యలకు మార్గదర్శకాలుగా నిలుస్తాయి.

# ఉప్పల్..... ఎన్నాళ్లీ తిప్పల్

**- అనే కార్యక్రమం చేపట్టి నేటికీ ఏడాది.!**
**- ఉప్పల్ పై కనీస కనికరం చూపని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు**



**ఉప్పల్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి** ఉప్పల్ ప్రజలు ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ (ఫ్లైఓవర్) అసంపూర్తిగా సాగుతున్న పనుల వలన ఎదుర్కొంటున్న సమస్యలు, అనుభవిస్తున్న నరకానికి నిరసనగా గత సంవత్సరం 04-04-2025 నాడు మేకల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకుల శాంతియుత నిరసన కార్యక్రమానికి నేటికీ సరిగ్గా సంవత్సరం.కేంద్ర,రాష్ట్ర మంత్రులు మన ప్రాంతానికి విచ్చేసిన ప్రతి సందర్భంలోనూ ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఎలివేటెడ్ కారిడార్ పనుల జాప్యాన్ని వివరించి,త్వరతగతిన ఫ్లైఓవర్ పూర్తిచేసి మా ఉప్పల్ ప్రాంత ప్రజలకు అండగా నిలవాలని కోరడం జరుగుతుంది కానీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరితో అధికారుల అలసత్వంతో ఈ ఏడాది వ్యవధిలో కనీసం 10% శాతం పనులు కూడా ముందుకు సాగిన పరిస్థితి లేదని,ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా పరిస్థితి నెలకొందని ఉప్పల్ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజల సౌకర్యం కోసమే రోడ్ల మరమ్మత్తులు



**తలకొండపల్లి ఏప్రిల్04 (ప్రజాజ్యోతి):**రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని మాదాయిపల్లి గ్రామంలో రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడానికి శనివారం మట్టిరోడ్లను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి ప్రజల సౌకర్యార్థం మట్టి రోడ్లకు గ్రామ పాలకవర్గం మరమ్మత్తులు చేశారు.ఈ సందర్భంగా ప్రజలకు ఉపయోగపడే గ్రామీణ రహదారిగా ప్రజలకు ఉపయోగపడుతుందని మాదాయపల్లి గ్రామ సర్పంచ్ గూళ్ల సుధాకర్,ఉప సర్పంచ్ చిల్కం ఆంజనేయులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం గొప్పగా చేపట్టినట్లు వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మదిగట్ల యాదయ్య,భూషమౌని చంద్రమౌళి,చిల్కం మల్లేష్,ముదిగొండ పరంజ్యోతి,శీలం శ్రీను,కటికెల అంజనేయులు,కడియాల లక్ష్మీనారాయణ,కద్తాల యాద య్య,మదిగట్ల విష్ణు,మాదిగట్ల నెహ్రూ బాబు,ముదిగొండ పెంటయ్య,భూష [illegible] మోని చందు,ముదిగొండ సతీష్,తుడుం శ్రీరాములు తదితరులున్నారు.

## ఘనంగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమం

**కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ మస్కు అనిత**
**నియోజకవర్గ ఇన్చార్జి చెరుకూరి రాజు**



**యాచారం, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):** మండల పాస ్టర్స్ అసోసియేషన్ ఆధ ్వర్యంలో శనివారం యాచారం సర్పంచ్ మస్కు అనిత శర ణం, క్రిస్టియన్ కార్పొరే షన్ కో ఆర్డినేటర్ నియో జకవర్గ ఇంచార్జి చెరుకూరి రాజు ఇతరులు కలిసి ఘనంగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమం విజయవంతనికై దాదా పు 300 మంది క్రైస్తవ సోదరులు, యువత పాల్గొని సాయి శరణం గార్డెన్స్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు ఐక్యంగా ర్యాలీ నిర్వహించి అక్కడి నుంచి టెంట్ మినిస్ట్రీ చర్చిలో ముగించారు. సర్వ మానవాళి రక్షణ కొరకు సిలువలో ఏసుక్రీస్తు చేసిన త్యాగం ఎనలేనిదని పాస్టర్లంతా చెప్పారు. ఏసుక్రీస్తు బోధనలో శాంతి త్యాగం క్షమా గుణాలను పెంపొందిస్తాయని సిలువపై చేసిన త్యాగం నిస్వార్థ ప్రేమకు నిద్ర్శనం అన్నారు. మానవాళి మెరుగైన ఆరోగ్యం కోసం దేహదారుఢ్యం కోసం క్రవ ౦ం తప్పకుండా ప్రతి రోజు పరుగులు తీయాలని చెప్పారు. కార్యక్రమంలో ని యో జకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సంజీవ, పాస్టర్లు, ఇబ్రహీంపట్నం ప్రెసి డెంట్ కరుణాకర్, ఇజ్రాయిల్, క్రిస్టఫర్, ఇమ్మానియేల్, ప్రభాకర్, శ్రీనివాస్,భాస్కర్, సామెల్, ఇర్మియ, జోసెఫ్, బాలు, రవికుమార్, మహేందర్ పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తును తీర్చి దిద్దేది అంగన్వాడీ టీచర్లే

**- తలకొండపల్లి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్**



**తలకొండపల్లి ఏప్రిల్04 (ప్రజాజ్యోతి):** పిల్లల భవిష్యత్తును తీర్చి దిద్దేది అంగన్వాడీ టీచర్లేనని తలకొండపల్లి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్,ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్లు అన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రములోని అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసినా కార్యక్రమనికి శనివారం ముఖ్య అతిథిగా అంగన్వాడి చైర్మన్ తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ హాజరయ్యారు.అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి అంగన్వాడీలోని చిన్నారులకు సర్పంచ్ అధ్వర్యంలో పండ్లు,ఫలహారాలు మరియు పిల్లల తల్లులకు పట్టుచీరలను,పండ్లును అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ శేఖర్ యాదవ్ మాట్లాడుతూ..నేటి బాలలే రేపటి పౌరులని చిన్నారులకు క్రమశిక్షణతో కూడిన నైతిక విలువల విద్యను అందించడంలో టీచర్ల పాత్ర కీలకమని తెలిపారు.పిల్లల్లో సృజనాత్మకతను వెలికితీసేలా,వారిలోని ప్రతిభను మెరుగుపరిచేలా అంగన్వాడీ టీచర్లు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్,3వ వార్డు సభ్యురాలు పద్మ జ్యోతి,కిషోర్,అంగన్వాడి టీచర్లు,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు..

## దేవుని ఎర్రవల్లి అభివృద్ధికి ఎంపీ నిధులు

**- సీసీ రోడ్లు, బతుకమ్మ కుంటకు రూ.10 లక్షలు హామీ**



**చేవెళ్ల ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ 3వ వార్డు దేవుని ఎర్రవల్లి కౌన్సిలర్ కరికే మీనాక్షి సత్యనారాయణ స్థానిక ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేవుని ఎర్రవల్లి వార్డు అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. వార్డు పరిధిలో సీసీ రోడ్ల నిర్మాణం, బతుకమ్మ కుంట అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరగా ఎంపీ సానుకూలంగా స్పందించారు. ఎంపీ నిధుల నుండి రూ.10 లక్షలు మంజూరు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవుని ఎర్రవల్లి నాయకులు సామ మాణిక్య రెడ్డి, పత్తి సత్యనారాయణ, సామ విటల్ రెడ్డి, చీర శ్రీని వాస్, మాజీ సర్పంచ్ అంజయ్య, చీర మహేందర్, కరికే రవీందర్ పాల్గొన్నారు.

## సూరారం లో ఘనంగా బంగారు మైసమ్మ జాతర ఉత్సవాలు



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 4(ప్రజా జ్యోతి )**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్‌లో తమిళ సోదరులు నిర్వహించిన శ్రీ బం గారు మైసమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిహెచ్ఎం సి డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దీవెనలు పొందారు.అనంతరం జాతరకు విచ్చేసిన భక్తులకు భాస్కర్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి సేవలందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతర ఉత్సవాలు ప్రజల ఐక్యతకు ప్రతీకలని, ఇలా ంటి కార్యక్రమాలు సంప్రదాయాలను కాపాడటానికి దోహద పడతాయని తెలిపా రు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ , రుద్ర అశో క్ , పాక్స్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ , ముకుందరావు , రవికు మార్ , డేవిడ్ , పూ జారి సెల్వరాజ్ , అంజి , అశోక్ , జగన్ , అరుముగం , మణికంఠ పాల్గొన్నారు.

# 50 లక్షల గంజాయి పట్టివేత సీఐ చంద్రశేఖర్ గౌడ్

- రూ. 72,500 నగదు స్వాధీనం.
- నలుగురు వ్యక్తులు అరెస్ట్.
- తుని ప్రాంతం నుంచి గంజాయి దిగుమతి



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):** ఔరంగాబాద్ ప్రాంతానికి చెందిన వ్యక్తి ఇచ్చిన ఆర్డర్ పై కాకినాడ శ్రీకాకుళం నర్సీపట్నం ప్రాంతాల నుంచి సేకరించినటువంటి 42.9 కేజీల గంజాయిని కోణార్క్ ఎక్స్ప్రెస్ లో నలుగురు వ్యక్తులు నాలుగు బ్యాగుల్లో తీసుకువచ్చి గంజాయిని కొనుగోలు చేసే వ్యక్తి కోసం ఎదురుచూస్తున్న సమయములో శనివారం పగలు హైదరాబాద్ ఎన్ ఫోర్స్ మెంట్ సిఐ చంద్రశేఖర్ గౌడ్ సిబ్బంది కలిసి పట్టుకున్నారు.నాలుగు బ్యాగుల్లో నలుగురు వ్యక్తులు గంజాయిని రైల్లో తీసుకొని వచ్చి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలోని సీనియర్ సెక్షన్ ఇంజనీరింగ్ వర్క్స్ కార్యాలయం సమీపంలో గంజాయి కొనుగోలు చేసే వ్యక్తి కోసం ఎదురుచూస్తున్న క్రమంలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ సిబ్బంది పట్టుకున్నారు.నలుగురు వద్ద ఉన్న బ్యాగులను తనిఖీలు చేయగా 20 గంజాయి పాకెట్లు లభించాయి.లభించిన గంజాయి పాకెట్లను తూకం వేయగా 42.9 కేజీలుగా ఉందని సీఐ చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు.కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న గంజాయి అమ్మకం డీలర్ ఖాన్ సజావర్ నవాజ్ ఖాన్ వద్ద రూ. 72,5 00 నగదును కూడా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో గణేష్ శివనాథ్ బోడుగే (42), పరమేశ్వర్ దామోదర్ బాల ప్ (33) విన్నీ శైలేష్ మేశారాం (32) ఖాన్ సజవార్ నవాజ్ ఖాన్(54) లను అరెస్ట్ చేశారు.నిందితులు మహారాష్ట్ర ప్రాంతానికి చెందిన వ్యక్తులుగా గుర్తించారు.ఏపీ నుంచి గంజాయిని అవసరం ఉన్న బాంబే పూనే ఇతర రాష్ట్రాల వ్యక్తులకు ఖాన్ అనే వ్యక్తి సికింద్రాబాద్ ద్వారా సరఫరా చేస్తూ ఉంటాడు.ఈ క్రమంలోనే ఔరంగాబాద్ ప్రాంతానికి చెందిన వ్యక్తికి గంజాయిని ఇవ్వడానికి తీసుకువచ్చిన గంజాయిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు పట్టుకోవడం జరిగింది.గంజాయి తో పాటు నగదు కలిపి మొత్తంగా రూపాయలు 50 లక్షల మేర ఉంటుందని అంచనా వేశారు.నర్సీపట్నం తుని ప్రాంతంలో గంజాయిని 4వేల రూపాయలు చొప్పున కిలో కొనుగోలు చేసి ఇతర పార్టీలకు రూ.12 వేల నుంచి రూ.20వేల వరకు అమ్మకాలు జరుపుతూ నట్లు నిందితులు విచారణలో వెల్లడించారు.గంజాయిని పట్టుకున్న టీం లో సిఐలు చంద్రశేఖర్ గౌడ్, కోటమ్మ ఎస్సైలు శ్రీనివాసులు, రూప, భూపాలతో పాటు సిబ్బంది ఉన్నారు.నిందితులను గంజాయిని సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు.పెద్ద మొత్తంలో గంజాయిని పట్టుకున్నటువంటి ఎన్ఫోర్స్మెంట్ టీం ను హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ అనిల్ కుమార్ రెడ్డి అభినందించారు.

# మేం భూములు ఇవ్వం

**కలెక్టర్‌ను కలుస్తాం.. ఆలూరు రైతుల తుది హెచ్చరిక**





**చేవెళ్ల ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి):** ఆలూరు గ్రామంలో ఇండస్ట్రియల్ పార్క్ భూసేకరణపై ఆలూరు గ్రామ రైతులు తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేశారు. వక్ఫ్ బోర్డు పరిధిలోని 1248 ఎకరాల భూముల సేకరణకు సంబంధించి శనివారం రెవెన్యూ, వక్ఫ్ బోర్డు అధికారులు గ్రామ రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు 'మేం భూములు ఇవ్వం' అంటూ భీష్మించుకున్నారు. ఇదే వ్యవసాయ భూముల్లో పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భూములు తీసుకుంటే తమ జీవనాధారం పూర్తిగా కోల్పోతామని కన్నీరు మున్నీరయ్యారు. కొంతమంది రైతులు భూమికి భూమి ఇవ్వాలని డిమాండ్ చేయగా, మరికొందరు ఎకరాకు రూ.50 లక్షలు చెల్లిస్తేనే భూములు ఇస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా భూములు కోల్పోయే ప్రతి రైతుకు సరైన పరిహారంతో పాటు 1000 గజాల స్థలం కేటాయించాలని అధికారులను డిమాండ్ చేశారు. భూముల విషయంలో కలెక్టర్‌ను కలిసి తమ సమస్యలను విన్నవించుకుంటామని రైతులు తెలిపారు. రైతుల అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, గ్రామ సర్పంచ్ భాగ్యమ్మ శేఖర్ గౌడ్, గ్రామస్తుల పాల్గొన్నారు.

# సమాజ సేవలో సైనికుడు బి సంజీవరావు జన్మదిన వేడుకలు ఘనంగా



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 4(ప్రజా జ్యోతి )** సమాజ సేవలో నిరంతరం పనిచేసే సైనికుడు కాంగ్రెస్ నాయకుడు బి సంజీవరావు జగదీర్ గుట్ట కుకట్పల్లి నియోజక వర్గం బి సంజీవ్ రావు జన్మదినం కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు బి సంజీవ్ రావు జన్మదిన సందర్భంగా ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడఐలయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ పీసీసీ ఉపాధ్యక్షులు కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఇ బండి రమేష్ గొట్టిముక్కల దేశాలు నేషనల్ దళిత సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బుధాల అమర్ బాబు మాట్లాడుతూ భిసంజీవరావు మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో జన్మించి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆదర్శాలతో కాంగ్రెస్ పార్టీలో సేవలు దళితులకు మైనార్టీలకు పేదలకు నిరంతరం సేవలు అందిస్తూ అందోల్ నియోజకవర్గం లో వైసీపీ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా పోటీ చేసి మరియు 2024లో బహుజన పార్టీ కూకట్పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచి కాంగ్రెస్ లోకి వచ్చి ఎస్సీలకు ఎస్సీలకు దళితులకు మహిళలకు మైనార్టీలకు నిరంతరం పనిచేస్తున్న సమాజ సైనికుడు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం సైనికునిగపనిచేస్తున్న బి సంజీవరావు సేవలు మరువలేవని వారి సేవలు కొనియాడారు ఇంకా ఎన్నో జన్మదినాలు ఆరోగ్యంగా ఉండి జరుపుకోవాలని అన్నారు కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా కార్యనిర్వక అధ్యక్షులు రోహిత్ రావ్ కాంగ్రెస్ నాయకులు బి యాదగిరి కొండల్ రెడ్డి లక్ష్మీనారాయణ బాబురావు కుమార్ యాదవ్ ఈ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు ఘనంగా జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు

# నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తున్న ఐక్యత ట్రస్ట్

**- ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామాల్లోని నిరుద్యోగ యువతకు ఎస్ఐడకానిస్టేబుల్ ఉచిత శిక్షణ తరగతులు.**
**- నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోగలరు.**
**- ఐక్యత పౌండేషన్ చైర్మన్ టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.**



**తలకొండపల్లి ఏప్రిల్04 (ప్రజాజ్యోతి)** గ్రామీణ నిరుద్యోగ యువతకు అండగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అండగా నిలుస్తూ గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ,నిరుపేద యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గొప్ప కార్యక్రమాన్ని చేపట్టనున్నారు.ఆదివారం కడ్తాల్ మండల పరిధిలోని కర్కల్ పహాడ్ గ్రామంలో ఏర్పాటు చేయనున్న ఎస్ఐడ కానిస్టేబుల్ శిక్షణ తరగతుల (మొదటి)కేంద్రాన్ని పరిశీలించారు.చుట్టూ పరిసర ప్రాంతాల యువతకు అందుబాటులో ఉండేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ..గ్రామాల వారీగా ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తూ,ఆర్థికంగా వెనుకబడిన యువతకు తోడ్పాటును అందించేందుకై ప్రయత్నిస్తున్నామని,ప్రస్తుతం పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే సరైన మార్గదర్శకత్వం,నాణ్యమైన శిక్షణ అవసరమని,కానీ గ్రామీణ ప్రాంతాల్లోని చాలామంది యువతకు ఈ అవకాశాలు అందుబాటులో ఉండవని తెలిపారు.ఈ లోటును దృష్టిలో పెట్టుకుని ఈ ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలనుకుంటున్నాము అని,ఇక్కడ ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు ప్రామాణిక పాఠ్యాంశాలతో పాటు అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ ద్వారా శిక్షణ అందిస్తామన్నారు.అంతేకాకుండా,విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక పరీక్షలు,మాక్ టెస్టులు నిర్వహిస్తూ పోటీ పరీక్షలకు సన్నద్ధం చేస్తామని పేర్కొంటూ,గ్రామీణ యువతలో అపారమైన ప్రతిభ ఉండి,వారికి సరైన శిక్షణ ప్రమాణాలు లేకపోవడం వల్ల వెనుకబడుతున్నారన్నారు.ఈ కోచింగ్ గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువత కలలను నిజం చేసే దిశగా మా చిన్న ప్రయత్నం అని తెలిపుతూ,ప్రతి మండలంలో కొన్ని గ్రామాలకు కలిపి ఒక శిక్షణ కేంద్రం ఉండేలా ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు..ఈ కార్యక్రమం పట్ల గ్రామీణ యువతలో మంచి స్పందన వ్యక్తమవుతోంది,ఉచితంగా నాణ్యమైన శిక్షణ అందించడం వల్ల తమ లక్ష్యాలను సాధించడానికి ఇది గొప్ప వేదికగా మారిందని యువత హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాన్ని స్థానికులు ప్రశంసిస్తూ యువత భవిష్యత్తుకు గురించి ఆలోచిస్తూ గొప్ప కార్యక్రమాన్ని చేపడుతున్న సుంకిరెడ్డి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్కల్ పహాడ్ సర్పంచ్ బనావత్ తేజీరాం, గోవింద పల్లి తండా సర్పంచ్ జాను రమేష్,స్థానిక నాయకులు అయోధ్య,జలీల్, రమేష్,రాజ్ కుమార్,కృష్ణ,మధు,సంతోష్, మల్లేష్,లచ్చినారి,గోవిందాయ పల్లి తండా వార్డు సభ్యులు భాస్కర్,బుజ్జి హనుమ,సికిందర్,జ్యోతి సంతోష్,మరియు స్థానికులు శంకర్,దశరథ్,సురేందర్,మల్లెష్,కృష్ణ,జైపాల్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని స్థానాల్లో పోటీ చేద్దాం రాజ్యాధికారాన్ని సాధించుకుందాం

**- బిసి రిజర్వేషన్లు మాకొద్దు**
**- రాజ్యాధికారమే మాకు ముద్దు**
**- రానున్న రోజుల్లో బీసీ సునామి**
**- బీసీ ఆత్మ గర్జన సభలో పలువురు నేతలు**



**ఎల్బీనగర్, (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** ఎల్బీనగర్ పరిధి లోని చింతలకుంట ప్రలవి గార్డెన్స్ లో బీసీ ఆత్మ గర్జన సభ ను బీసీ రాజ్యాధికార వేదిక ఆధ్వర్యంలో ఆర్ జివి మీడియా సౌజన్యంతో ఐతగోని రాఘవేంద్ర గౌడ్ అధ్యక్షతన సభను ఘనంగా నిర్వహించారు. ఈ సభ కు ముఖ్య అతిథులుగా తెలంగాణ శాసనమండలి డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు, బి సి ఉద్యమ నేత ఆర్ కృష్ణయ్య, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షుడు మాజీ ఐఏఎస్ చిరంజీవులు తదితరులు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 70 సంవత్సరాలకు క్రితం మన తెలంగాణలో భూమికోసం, భుక్తి కోసం సాయుధ పోరాటాలు చేశామని, నేడు నీళ్లు, నిధులు, నియామకాల కోసం, విద్యా, ఉద్యోగం, వైద్యం కోసం నేడు తెలంగాణ ఉద్యమాన్ని చేశాం కానీ అధికారం గద్దల్లా తన్నుకొని పోయారు అగ్రవర్ణాల నాయకులు. మా బీసీలకు రిజర్వేషన్లు కావాలని, జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు 47% ఇవ్వడానికి ఎన్నో అడ్డంకులు తెచ్చారు. మీరిచ్చే రిజర్వేషన్లు, సబ్ ప్లాన్ లు మాకొద్దు రాజ్యాధికారమే ముద్దు అదే మా నినాదం అని గొంతు ఎత్తి చాటారు. పాలకులు మా శత్రువులు, అధిక సంఖ్యలో ఉన్నవారు అధికారంలో ఉండాలి కానీ, స్వల్ప సంఖ్యలో ఉన్న ఉగ్రవర్ణాల చేతులలో రాజకీయ పార్టీలు, రాజ్యాధికారం ఉన్నది అని వారు అన్నారు. ఇకనుండి మా బీసీ బిడ్డలకే ఓట్లు వేసుకుంటాం, బీసీలను ఓటు బ్యాంక్ గా మారుస్తాం, బీసీ రాజ్యాధికారమే ధ్యేయంగా, ప్రతి బీసీ బిడ్డ సైనికునిగా పని చేస్తామని వారు పేర్కొన్నారు.కార్పొరేట్ విద్యను పెంచి పోషిస్తున్న, అధికార అగ్రవర్ణాలు విద్య, వైద్యాన్ని వారి చేతుల్లోకి తీసుకొని నిర్వీర్యం చేశారని వారు తమ ఆవేదనను వెలిబుచ్చారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి, ప్రభుత్వ విద్య, వైద్యాన్ని బలోపేతం చేయాలని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పాలకుల (పెద్దలు) రూపంలో ఉన్న గద్దలు, ప్రభుత్వ విద్యను అంతం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మన బీసీ లందరూ ఒకటై ఓటు వజ్రా ఆయుధాన్ని ప్రయోగించి, రాజ్యాధికారం అని పీఠాన్ని అధిరోహించి బీసీలకు న్యాయం చేయాలని వారు కోరారు. మనకు స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ, దేశంలో ఎక్కువ జనాభా కలిగిన ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం ఎంతో విచారకరమని వారు అన్నారు. బీసీ లందరూ ఐక్యమత్యంతో బావ వ్యాప్తి సోషల్ మీడియా ద్వారా విపరీతంగా జరగాలని, బీసీ సంఘాలను సంఘటితం చేసి, బీసీ ఉద్యమానికి రాజకీయ త్యాగాలు చేయాలని వారు వివిధ రాజకీయ పార్టీలో ఉన్న ప్రజా ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల సమన్వయ వేదిక అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత, గుజ్జ సత్యం, మన ఆలోచన సమితి అధ్యక్షుడు కటకం నర్సింగరావు, ఎర్రమాద వెంకన్న నేత, పల్లె రవికుమార్ గౌడ్, కుంట్లూరు వెంకటేష్ గౌడ్, గౌపా అధ్యక్షుడు డాక్టర్ బండి సాయన్న గౌడ్, సుప్రజా హాస్పిటల్ ఎండి సిగ విజయ్ గౌడ్, డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్, బొంగు వెంకటేష్ గౌడ్, అరుణోదయ సాంస్కృతిక నిర్మల, పాలకూరి అశోక్, ఈశ్వరమ్మ యాదవ్, వేములయ్య గౌడ్, రామకోటి, కే వి గౌడ్, పిడికిలి రాజు, గజ్జె శ్రీనివాస్ గౌడ్, రామకోటి, చామకూర రాజు, మనోహర్, డాక్టర్ విజయ రాణి, కొమ్ము రమ, మీనం శ్యామ్, తల్వార్ తాత, బీసీ సంఘాల నాయకులు, ఉద్యమకారులు, తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి

**- చేవెళ్ల వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్ సూచన**

**చేవెళ్ల ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి):** హెల్త్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చేవెళ్ల మున్సిపల్ వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్ సూచించారు. మున్సిపల్ పరిధిలోని 13 వ వార్డులో శనివారం ఆలూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో దాదాపు 30 మంది గ్రామస్థులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. షుగర్, బీపీ, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఇలాంటి వైద్య శిబిరాల ను వినియోగించుకుని సమయానుకూలంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచి ంచారు.ఈ కార్యక్రమంలో ఆలూరు పీహెచ్‌సీ ఇన్‌చార్జ్ డాక్టర్ బాలకృష్ణ, ఆశా కార్యకర్తలు జీ. సైదమ్మ, కే. లావణ్య తదితరులు పాల్గొన్నారు.



## మాజీ గవర్నర్ దత్తాత్రేయతో భేటీ -- చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి పాల్గొనడం



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 4(ప్రజా జ్యోతి )**మాజీ ఎంపీ మరియు హర్యానా రాష్ట్ర మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ మెడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాలా కృష్ణ , ఎన్ పెంటయ్య, బాలయ్య, ఎన్ దుర్గయ్య, ఎన్ కృష్ణ, యాదగిరి యాదవ్, మల్లేష్, గంగాధర్, ప్రవీణ్ గౌడ్, కిషన్ రెడ్డి, ఉలిపి మల్లేష్, నర్సింహ, సుభాష్, శ్రావణ్ పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని కలిసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతనంగా నియమితులైన సభ్యులు



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 4(ప్రజా జ్యోతి )** గౌరవనీయ పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆమోదం తో, గౌరవనీయ డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ నాయకత్వంలో కుతు బ్లాపూర్ నియోజకవర్గం నుండి మెడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీకి నూతనంగా నియమితులైన సభ్యులు నివాసంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా సెక్రెటరీ మొహమ్మద్ జాకీర్ , జిల్లా సెక్రటరీ సంతోష్ ముదిరాజ్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, ప్రజా సమస్యలపై సమిష్టిగా పనిచేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి , జగన్ ముదిరాజ్ , చిన్న రాజు ముదిరాజ్ , సజ్జు ఖాన్ , రామ్ చందర్ రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## బీసీల రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం

**ప్రళవి గార్డెన్ లో బీసీ రాజ్యాధికార వేదిక రాఘవేందర్ ఆధ్వర్యంలో నిర్వహణ అడ్వకేట్ దేవరాజ్**



**ఎల్బీనగర్( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** ఎల్బీనగర్ చింతలకుంట ప్రళవి గార్డెన్ లో బీసీ రాజ్యాధికార వేదిక సమావేశం పలువురు బిసి నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు పొన్నం దేవరాజు గౌడ్ అడ్వకేట్ మాట్లాడుతూ బీసీలు స్వాతంత్రం సిద్ధించినప్పటి నుండి నేటి వరకు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారు నేను న్యాయవాద వృత్తిలో ఉన్నాను ఈ వృత్తిలో కూడా బీసీలకు అన్యాయమే 340 ఆర్టికల్ అంటే బ్యాక్ లాగ్ క్లాసెస్ ఆర్థికంగా వెనుకబడిన వారినే బీసీలు గా పరిగణించారు ఈ దుస్థితి మనకెందుకు ఈ పరిస్థితులు పోవాలంటే రాజ్యాధికారం దక్కించుకోవాలి లేనిచో మన జాతులు అంతరించిపోయే దుస్థితి ఏర్పడుతుందని అన్నారు మిగతా రాష్ట్రాలలో బీసీలు రాజ్యాధికారం చేపట్టారు మనకెందుకు ఈ వివక్ష అందుకని మనమంతా ఒక తాటిపైకి వచ్చి బీసీ నాయకులను గెలిపించుకొని ముఖ్యమంత్రి స్థానాన్ని చేజిక్కించుకోవడమే మన అంతిమ లక్ష్యం అని ఈ సందర్భంగా వెల్లడించారు

## మరోసారి ఉప్పల్‌కు నిధుల వరద..

**- రహదారుల పనులకు రూ.31.70 కోట్ల నిధులు మంజూరు**

**- ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి**




**ఉప్పల్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి** ఉప్పల్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు నిధుల మంజూరు వరద ప్రవాహాన్ని తలపిస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి నిధులను తెస్తూ అనేక అభివృద్ధి పనులను చేపడుతున్నారుసమగ్ర రహదారి నిర్వహణ కార్యక్రమం( సి ఆర్ ఎం పి ) కింద ఉప్పల్ డివిజన్‌కు ఏకంగా రూ.31.70 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులను వచ్చేందుకు కృషి చేసిన సీఎం రేవంత్‌రెడ్డి కి, పరమేశ్వర్‌రెడ్డి కి, ఇతర మంత్రులకు, ప్రభుత్వ పెద్దలకు ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

1. ఉప్పల్ ఎక్స్ రోడ్ నుండి నాగోల్ బ్రిడ్జ్ వరకు రూ.12 కోట్లు
2. నాగోల్ మెట్రో స్టేషన్ నుండి గాంధీ నగర్ రోడ్ నెం-2 వరకు రూ.1 కోటి 20 లక్షలు
3. ఉప్పల్ బస్ స్టాప్ నుండి వెంకటేశ్వర ఆలయం వరకు (నిర్వహణ పనులు) రూ.13 లక్షలు
4. మహాదేవ్ మోటార్స్ నుండి స్వరూప్ నగర్ వరకు (నిర్వహణ పనులు) రూ.17 లక్షలు
5. సత్యనగర్ కల్వర్ట్ నుండి విజయపురి కాలనీ వరకు రూ.4 కోట్ల 50 లక్షలు
6. ఉప్పల్ సర్వీస్ రోడ్ నుండి నాగోల్ బ్రిడ్జ్ సర్వీస్ రోడ్ వరకు రూ.2 కోట్ల 60 లక్షలు
7. సాయిబాబా కల్వర్ట్ నుండి సూర్యనగర్ వరకు రూ.1 కోటి 60 లక్షలు
8. వరంగల్ హైవే నుండి మిక్చర్ ఫ్యాక్టరీ వరకు రూ.1 కోటి 10 లక్షలు
9. సత్యనగర్ కల్వర్ట్ నుండి కమ్యూనిటీ హాల్ వరకు రూ.1 కోటి 25 లక్షలు

0. మెట్రో నుండి వరంగల్ హైవే వరకు రూ.3 కోట్ల 20 లక్షలు

11. గ్లోబల్ స్కూల్ నుండి ఉప్పల్ హిల్స్ వరకు రూ.2 కోట్ల 70 లక్షలు
12. గణేష్ నగర్ నుండి వెంకటేశ్వర ఆలయం వరకు రూ.1 కోటి 25 లక్షలు

## ప్రజాసేవే అదృష్టం -- కలెక్టర్ దీపక్ తివారీ




**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 4( ప్రజా జ్యోతి):** ప్రజలకు సేవ చేయడం ప్రతి అధికారి అదృష్టంగా భావించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్‌గా 11 నెలల శిక్షణ పూర్తి చేసుకున్న హర్ష్ చౌదరి కు జిల్లా యంత్రాంగం ఘనంగా వీడ్కోలు పలికింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్య క్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను నిజాయితీగా పరిష్కరించడం ద్వారా నిజమైన సంతృప్తి లభిస్తుందని పేర్కొన్నారు. హర్ష్ చౌదరి తన శిక్షణ కాలంలో వివిధ శాఖల్లో అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహించారని, ముఖ్యంగా దౌల్తాబాద్ తహసిల్దార్‌గా పనిచేసేటప్పుడు రెవెన్యూ సమస్యలను తగ్గి ంచడంలో అంకితభావంతో పనిచేశారని ప్రశంసించారు. హర్ష్ చౌదరి మాట్లాడ ు తూ, తన శిక్షణ విజయవంతం కావడానికి జిల్లా కలెక్టర్ సహా అధికారుల సహక రం ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. ఈ అనుభవం తనకు సంతృప్తినిచ్చిం దని, సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధి కార ులు, సిబ్బంది హర్ష్ చౌదరిని పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సన్మానించారు. అదన పు కలెక్టర్లు, ఆర్డీఓలు, వివిధ శాఖల అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చైతన్య యూనివర్సిటీలో ఘనంగా పట్టాల పండుగ

**- 14వ పట్టభద్రుల దినోత్సవం వైభవంగా నిర్వహణ**

**- 1127 మంది విద్యార్థులకు డిగ్రీల ప్రదానం**

**- శాస్త్రీయ నైపుణ్యంతోనే సమాజ వికాసం:**

**డా. రామానుజ్ నారాయణ్**



**మొయినాబాద్, ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి)** విద్యా రంగంలో 35 సంవత్సరాల ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న చైతన్య (డీమ్డ్ టు బి యూనివర్సిటీ) మరో ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది. శనివారం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో 14వ పట్టభద్రుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో డిగ్రీ, పీజీ, బి.టెక్, బి.ఫార్మసీతో పాటు పీహెచ్‌డీ పూర్తి చేసిన మొత్తం 1127 మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. విద్యార్థుల ఆనంద కేరింతలతో యూనివర్సిటీ ప్రాంగణం కళకళలాడింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సియస్ఐఆర్-ఐఎంఎంటీ డైరెక్టర్ డాక్టర్ రామానుజ్ నారాయణ్ మాట్లాడుతూ, శాస్త్రీయ నైపుణ్యాన్ని సామాజిక బాధ్యతతో మిళితం చేసినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పరిశోధన రంగంలో చైతన్య యూనివర్సిటీ చూపుతున్న కృషి అభినందనీయమని అన్నారు.గౌరవ అతిథిగా హాజరైన మాజీ మంత్రి ఏనుగాల పెద్దిరెడ్డి మాట్లాడుతూ, "లెర్నింగ్ అనేది జీవితాంతం కొనసాగే ప్రయాణం" అని విద్యార్థులకు సూచించారు. ఆత్మవిశ్వాసం, పట్టుదలతో ప్రతి సవాలును అవకాశంగా మలుచుకోవాలని ప్రేరణనిచ్చారు. మరో అతిథి శాస్త్రవేత్త డాక్టర్ టి. పవన్ కుమార్ మాట్లాడుతూ వృత్తిపరమైన అభివృద్ధితో పాటు మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యంపై దృష్టి సారించాలని కోరారు.విశ్వవిద్యాలయ ఛాన్సలర్ డాక్టర్ సిహెచ్. వి. పురుషోత్తం రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. భవిష్యత్తు నాయకులను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని, పట్టభద్రులు నిజాయితీతో తమ కెరీర్‌లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీఏఓ డాక్టర్ సాత్విక రెడ్డి, వీసీ ఆచార్య శంకర్ లింగం, ఓఎస్డీ డాక్టర్ వీర వెంకటయ్య, రిజిస్ట్రార్ ఆచార్య రవీందర్, పీఆర్వో రాంబాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల సందడి ఈ వేడుకను మరింత ఆకర్షణీయంగా మార్చాయి,

## నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

**- ఇరువురి అరెస్టు, పరారీలో ప్రధాన సూత్రధారి**





**మేడ్చల్, ఏప్రిల్ 4 (ప్రజాజ్యోతి)** నిషేధిత బీజీ- పత్తి విత్తనాల అక్రమ రవాణాను మేడ్చల్ పోలీసులు భగ్నం చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం మేడ్చల్ ఓఆర్ఆర్ ఎగ్జిట్-6 సమీపంలో పోలీసులు, ఎస్ఓటీ కుత్బుల్లాపూర్ బృందం సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి మహీంద్రా బొలెరో వాహనం (ఆ్రా39ఎజు4038)ను అడ్డగించారు.వాహనంలో సుమారు 3000 కిలోల నిషేధిత బీజీ- పత్తి విత్తనాలను తరలిస్తున్నట్లు గుర్తించి చెవుల నర్సింహులు (వాహన యజమాని), తలారి రమేష్ (డ్రైవర్)లను అరెస్ట్ చేశారు. స్వాధీనం చేసుకున్న విత్తనాల విలువ రూ.30 లక్షలు, వాహనం విలువ రూ.8 లక్షలు కలిపి మొత్తం రూ.38 లక్షలుగా పోలీసులు తెలిపారు.పోలీసుల తనిఖీలకు తప్పించుకోవడానికి నిందితులు విత్తనాల బస్తాలను క్యాబేజీ బస్తాల కింద దాచినట్లు వెల్లడైంది. కర్నూలు జిల్లా నుంచి మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు ఈ సరుకు తరలిస్తున్నట్లు విచారణలో తేలింది.ఈ కేసులో ప్రధాన సరఫరాదారు మగులూరి సాంబశివరావు పరారీలో ఉండగా, అతని కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. నిందితులపై కేసు నమోదు చేశారు.ఈ ఆపరేషన్‌ను కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీ కోటిరెడ్డి ఐపీఎస్ పర్యవేక్షణలో, అదనపు డీసీపీ విశ్వప్రసాద్, ఏసీపీ శంకర్‌రెడ్డి, ఎస్ఓటీ ఇన్‌స్పెక్టర్ శ్యాంసుందర్, మేడ్చల్ డీఐ కిరణ్ బృందం విజయవంతంగా నిర్వహించింది.నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని, ప్రజలు కూడా సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

# అక్రమంగా కల్లు విక్రయిస్తున్న వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి

**-ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన**

**టిసిఎస్ అధ్యక్షుడు రాజలింగం గౌడ్**



**తాండూరు ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి:-** తాండూరు మండలం చెన్గేష్ పూర్ గ్రామంలో సొసైటీ లో ఉన్న ఓ సభ్యుడు అక్రమంగా కల్లు విక్రయిస్తున్నాడని తాడి కార్పొరేషన్ సొసైటీ (టిసిఎస్) చైర్మన్ వై రాజలింగం గౌడ్ తాండూరు ఎక్సైజ్ శాఖ అధికారులకు శనివారం రోజు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్ గేష్ పూర్ గ్రామములో 43 మంది సభ్యులతో టిసిఎస్ సొసైటీని ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఇందులో సభ్యుడుగ ఉన్న (ట్యాపర్) వై ప్రవీణ్ గౌడ్ అనే వ్యక్తి ఎలాంటి లైసెన్స్ లేకుండా కల్లు అమ్ముచున్నాడని ఎక్సైజ్ శాఖ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు చెప్పారు. అట్టి వ్యక్తి అమ్మిన కల్లు స్థానిక ప్రజలు త్రాగి మరణించినచో మాకు టీసీఎస్ సభ్యులకు ఏవిధమైన సంబంధం లేదని దానికి పూర్తి బాధ్యత ప్రవీణ్ గౌడ్ దే నని మా టీసీఎస్ సభ్యులు అందరము ఆమోదించిన పత్రాన్ని మీకు అందజేస్తున్నామని వెల్లడించారు. ఈనెల 2న తాండూరు ఎక్సైజ్ పోలీసులు వచ్చి లైసెన్స్ లేకుండా కల్లు ఎందుకు విక్రయిస్తున్నా వని ఆగ్రహించిన ఎక్సైజ్ శాఖ అధికారులు కల్లు ను పారబోసినారని గుర్తు చేశారు. కనుక ఇట్టి విషయం తమరికి ముందుగానే తెలియపరు చుచున్నామని వివరించారు.

# యేసు క్రీస్తు పునర్జన్మనీ పురస్కరించుకొని మోమిన్‌పేట్‌లో 'రన్ ఫర్ జీసస్' ఘన విజయం





**మోమిన్‌పేట్ ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి)**మోమిన్‌పేట్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన "రన్ ఫర్ జీసస్ క్రీస్తు కొరకు పరుగు" కార్యక్రమం అత్యంత ఘనంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో సాగింది. ఈ కార్యక్రమం మండల వ్యాప్తంగా విశేష స్పందన పొందింది. ఈ పరుగు కార్యక్రమంలో వివిధ క్రైస్తవ సంఘాల సభ్యులు, యేసు క్రీస్తు భక్తులు, పాస్టర్లు పెద్ద ఎత్తున పాల్గొని విశ్వాసం, ఐక్యతను చాటిచెప్పారు. పాల్గొన్నవారు యేసు క్రీస్తు బోధనలు, ప్రేమ, శాంతి సందేశాలను ప్రజలకు తెలియజేస్తూ పరుగు కొనసాగించారు. ఈ కార్యక్రమానికి షద్రక్ సుధాకర్ నాయకత్వం వహించి సమర్థవంతంగా నిర్వహించారు. ఆయన ఆధ్వర్యంలో కార్యక్రమం సజావుగా సాగి పాల్గొన్న వారందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ప్రాంత ప్రజలు, భక్తులు ఈ కార్యక్రమాన్ని ఎంతో ఆదరిస్తూ, భక్తి, సేవా భావంతో పాల్గొన్నారు. "రన్ ఫర్ జీసస్" కార్యక్రమం ద్వారా సమాజంలో ప్రేమ, శాంతి, ఐక్యత సందేశం మరింత బలపడిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పాల్గొన్న పాస్టర్లు మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో మంచి మార్పులకు దారితీస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరితంగా, విజయవంతంగా ముగిసింది.

# ఎక్సైజ్ శాఖ అధికారులనే తప్పుదారి పట్టిస్తున్న టీసీఎస్ అధ్యక్షుడు

**-అక్రమ కల్లు వ్యాపారాన్ని నియంత్రించండి**
**-అమాయక కల్లుగీత కార్మికులను మోసం చేసే కుట్ర**
**-తాండూరు ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన**
**-చెన్గేష్ పూర్ గ్రామ సర్పంచ్**



**తాండూరు ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి :-** ఎక్సైజ్ శాఖ అధికారులనే తప్పుదారి పట్టించే విదంగా చెన్గెస్ పూర్ టిసిఎస్ సొసైటీ అధ్యక్షుడు వై రాజలింగం గౌడ్ ప్రణాళిక చేశారని చెన్గేష్ పూర్ గ్రామ సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ గౌడ్ తాండూరు ఎక్సైజ్ శాఖ అధికారులకు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత రెండు సంవత్సరాల క్రితం ఏర్పడిన టిసిఎస్ సొసైటీ సభ్యుల అనుమతి పొందనిదే అక్రమంగా కల్లు విక్రయించడంతోపాటు టిసిఎస్ అధ్యక్షుడు రాజలింగం గౌడ్ మా పైనే దౌర్జన్యానికి పాల్పడుతున్నాడని గుర్తు చేశారు. నియంత పోకడాలతో గ్రామంలో ఏకపక్ష నిర్ణయం తీసుకుని కల్లు విక్రయిస్తూ ఓ నలుగురు అమాయక గీత కార్మికులు రమేష్ గౌడ్,కె వెంకటేష్ గౌడ్, రుక్కమ్మ అమృతమ్మలను బాధ్యులను చేసే కుట్ర చేస్తున్నాడని ఎక్సైజ్ శాఖ అధికారులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు చెప్పారు. గతంలో రాజలింగం గౌడ్ తండ్రి అయిన శ్రీశైలం గౌడ్ అనే వ్యక్తి సిహెచ్ విక్రయిస్తూ పట్టుబడి ఎక్సైజ్ శాఖ నమోదు చేసిన కేసులో జైలు జీవితం గడిపిన కూడ అదే కుటుంబానికి చెందిన వ్యక్తి కొందరు అమాయక ప్రజలను బాద్యులను చేసే కుట్ర చేస్తున్నాడని గుర్తు చేశారు. అయినా కూడా ఏమాత్రం ఎక్సైజ్ శాఖ అధికారుల నియమాలను పాటించకపోగా అక్రమంగా కల్లు తయారుచేసి విక్రయిస్తున్నాడన్నారు. అట్టి వ్యక్తూ లపై ఎక్ససైజ్ అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# సూర్యనగర్‌లో ఉచిత వైద్య శిబిరం

**- కాలనీవాసుల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు**

**అల్వాల్ ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి )** అల్వాల్ లోని సూర్య నగర్ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతోంది. ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులు పాల్గొని కాలనీవాసులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. రక్తపోటు, షుగర్, హృదయ సంబంధిత పరీక్షలు సహా సాధారణ ఆరోగ్య పరీక్షలు పూర్తిగా ఉచితంగా అందించబడతాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, సూర్యనగర్ కాలనీలోని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శిబిరానికి వచ్చే వారు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డు వెంట తీసుకురావాలని నిర్వాహకులు తెలియజేశారు. తద్వారా నమోదు ప్రక్రియ సులభంగా జరుగుతుందని చెప్పారు. ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా ప్రజలు తమ ఆరోగ్య స్థితిని తెలుసుకుని, అవసరమైన చికిత్స పొందే అవకాశం కలుగుతుందని, అందరూ భారీగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది డాక్టర్ శ్రీకాంత్, సూపర్‌వైజర్ మరియ రాణి, సోదరి షెహనాజ్, ఆశా వర్కర్లు ఆశా, మంజుల, కావ్య, మమత, నవనీత మరియు సూర్య నగర్ కాలనీ అధ్యక్షులు, తెలంగాణ యుద్యమకారులు గోటిముకుల శ్రీనివాస్ గౌడ్, రమ్య, ఆంజేయ, రాజన్న, మధు, సత్యనారాయణ, శ్రీనివాస్, జ్యోతి, శారద, జయమ్మ, హరి, మాధవి, తాడితరులు పాల్గొన్నారు.



# వికారాబాద్‌లో పశుసంవర్ధక శాఖ అదనపు డైరెక్టర్ ఆకస్మిక తనిఖీలు





**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లాలో పశు సంవర్ధక శాఖ రాష్ట్ర అదనపు డైరెక్టర్ డా. సుబ్బారాయుడు శనివారం ఆకస్మికంగా జిల్లా కార్యాలయం తోపాటు గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల నిర్వహణను పరిశీలించి, వాటి అమలు తీరును సమీక్షించారు. పశువైద్యశాల కొత్తగాడిను సందర్శించిన ఆయన, అక్కడి సౌకర్యాలు, వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం జిల్లా కార్యాలయాన్ని సందర్శించి సిబ్బంది పనితీరును పరిశీలించారు. సిబ్బంది తప్పనిసరిగా పని వేళలను పాటించాలని, క్షేత్ర సిబ్బంది రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని కఠినంగా ఆదేశించారు. ఈ పర్యటనలో వికారాబాద్ జిల్లా అధికారి డా. సదానందం, సహాయ డైరెక్టర్లు (ఏడీలు) తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు గుండాల్లా వ్యవహరించడం దురదృష్టకరం

**- కేసీఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి**
**- మెతుకు ఆనంద్ ఖండన**



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి)**: వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మెతుకు ఆనంద్, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ నాయకులు గుండాల్లా వ్యవహ ఓరిస్తూ కార్యాలయంపై దాడి చేసి ఫర్నిచర్ ధ్వంసం చేయడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. గతంలో కేటిఆర్, హరీశ్ రావు క్యాంప్ కార్యాలయాలపై ఇలాంటి దాడులు జరిగినట్లు గుర్తుచేశారు. ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇలాంటి ఘటనలు ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, రాష్ట్రంలో హింసను రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఈ విధమైన చర్యలకు భయపడదని స్పష్టం చేశారు. ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేస్తోందని, ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రజాసేవపై దృష్టి పెట్టాలని సూచించారు.